అతను గంభీరంగా ముఖంపెట్టాడు. "యింతోటి వుద్యోగం నీ మొగుడేగా వెలగబెడ్తొంది?" భారతి నవ్వలేక పొట్టచేత్తో పట్టుకుంది, వాసు కృతికలిపాడు. "పోనీ, అప్పుడప్పుడూ వెళ్ళిరండి, పాపం! ఎంతైనా అలవాటైన ప్రాణం వుండలేరు" కవ్వించింది.

అతను తర్జనిలో బెదిరించాడు.

"ఇదిగో భారతీ! నువ్వు యిలాగే అంటూండు. నేను...యధాప్రకారం,"

"అంత చంచల మనస్కులా?" "గడుసు దానివి. అన్నీ నాచేత వాగించి నవ్విస్తున్నావే!"

హాయిగా నవ్వుకున్నారు.

నాల్గు రోజులతరువాత వాసు యింటికి వచ్చేసరికి, భారతి ఒక వుత్తరం అందిచ్చింది. "ఎక్కడ్నుండీ?" "చదవండి తెలుస్తుంది" లోనికి వెళ్ళింది.

"డియర్ భారూ!

మేం సేఫ్‌గా చేరాం, మీవారు ఎలాగున్నారు? మన నాటకం తెలిసిపోయిందా? నిజంగానే నాకూ, గోపాల్‌కీ తగువు వచ్చిందనుకున్నారా! తాపీగా మన వుత్తరాన్ని వివరించు మీ ఆయనకి. అయినా యీమగాళ్ళు—వాళ్ళే ఎంతో గుండె నిబ్బరంగలవార మనీ, అదనీ, యిదనీ అనుకుంటారు. సమయంవస్తే మాత్రం—ఒట్టి ఓటికుండలే. పైగా అనుమానం! వాళ్ళమీద వాళ్ళకే వుండదు నమ్మకం. అందులోనే స్వవిమర్శలూ; ఆ విమర్శకి నెగెటివ్ ఆన్సర్ రావచ్చు. ఆడదాని మాటకి విలువ ఎందుకివ్వాలి? అని అనుకుంటారు కొందరు. మరి భార్యా భర్తలన్నప్పుడు—ఒకప్పుడైనా మగవాడు భార్య మాట గౌరవించే సమయం వస్తుంది. ఎలాంటి వేళల్లోనూ మనదే పై చేయి అనుకోకూడదని నా వుద్దేశం. ఏమంటావ్? ఈ ప్లాన్ ఎలా పని చేసింది? ఆత్మ విమర్శ వచ్చినపుడు, తప్పు, పొరబాటు వప్పుకుంటాడు ప్రతీ వ్యక్తి. నో! నీ విషయంలో మంచినే ఎక్స్‌పెక్ట్ చేద్దాం. వుంటాను. బై! బై!

"నీ వినత."

ఈవిడకి సైకాలజీలో ప్రవేశముందా? అని వాసు అనుకుంటూ పి. యస్. అని వ్రాసినది మళ్ళా చదవసాగాడు.



## — తెలివి —

ఎవరి నోట విన్నా ఇదే మాట—

సుబ్బరామయ్య కాలేజికని పది ఎకరాల భూమి విరాళంగా ఇచ్చారట.

ఎలా ఇచ్చాడని ఒకరంటే—ఏదో పెద్ద కారణం వుండివుంటుంది అని మరొకరు.

సుబ్బరామయ్య నా చిన్ననాటి స్నేహితుడు. నాకు చాల సన్నిహితుడు. వాడు పిసినారి. పది ఎకరాల భూమి కాలేజికి విరాళంగా ఇచ్చాడంటే నాకు విచిత్రంగానే తోచింది. అందుకని—

ఆరోజు సాయంత్రం—

"ఓరేయి! కాలేజికని పది ఎకరాల భూమి దానం చేశావట! నిజమేనా" పశ్నించాను సుబ్బరామయ్యను.

"అవున్రా! వూరు బయట నాకు యాభై ఎకరాల భూమివున్న సంగతి నీకు తెలుసు. ఆ భూమికి డిమాండు రావడానికి ఇంకా పది సంవత్సరములు అవుతుంది. అందుకని—చివర వున్న పది ఎకరాలు కాలేజికని దానంచేశాను. ఇంకో సంవత్సరంలోగా ఆ స్థలానికి కంతా డిమాండు వస్తుంది. ఆ స్థలం అమ్మెయ్యాలన్న ఉద్దేశ్యం నాకుంధి" అన్నాడు సుబ్బరామయ్య.

వాడి తెలివికి మనసులోనే బోహార్లర్పించి బయటకు వచ్చేశాను.

—ఎం. రాజేందర్.

---

"భారతీ! యిదంతా చదివి నాకు సైకాలజీ తెలుసా అని మిస్టర్ వాసు అనుకోగలరు. అనుభవం నేర్పిన పాఠం ఏదీ నేర్పలేదని చెప్పవోయ్!"

వాసు కను బొమ్మలు క్షణమాత్రం ముడుచుకున్నాయి. అంతే, ఆనందంగా నవ్వుకున్నాడు. ఏదో అనబోతూ అడుగుపెట్టిన భారతిని చుట్టేసి, మాట్లాడేందుకు అవకాశం యివ్వలేదు. (సంపూర్ణం)